# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 22 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, మంగళవారం.16 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## అభివృద్ధి అంతిమ లక్ష్యంగా ప్రజాపాలన సీతక్క



**ములుగు నివాస్ న్యూస్ డిసెంబర్ 15**

ఓటు అనే ఆయుధంతో సీతక్క కు జై కొట్టిన జనం బీటలు బారిన జీవితాలకు బాటలు వేస్తూ అభివృ అంతిమ లక్ష్యంగా ప్రజాపాలనాలో సీతక్క. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గిరిజన కుటుంబంలో జన్మించిన సీతక్క, చిన్నతనం నుండి చదువు అమితంగా ప్రేమిస్తూ.చదువు ద్వారానే జీవితాలు మారుతాయని దృఢంగా నమ్మి, ఉన్నత చదువులు చదివారు. నేడు పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా, బీటలు బారిన పేదల జీవితాలకు విద్యా అనే వెలుగుల బాటలు వేశారు. అలాగే మూలుగు, ఏటూరూ నాగారం, కొండాయి గ్రామంలోని వాగుపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని స్వయంగా సందర్శించి కృత నిశ్చయంతో పనిచేస్తున్నారు. కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనుల పురోగతిని ఆమె దగ్గరుండి పరిశీలించినా అనంతరం పనుల వేగాన్ని పెంచాలని అధికారులకు సూచించారు. తక్కువ సమయంలో ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాగులో ట్రాక్టర్‌పై ప్రయాణించి, అవతలి వైపునకు చేరుకున్న మంత్రి సీతక్క, నిర్మితమైన పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. మంత్రి హెూదాని పక్కన పెట్టి, అన్ని ఆటంకాలను అధిగమిస్తూ ములుగు అభివృద్ధిలో ప్రత్యేకతను చాటుకున్నారు. అదే రీతిలో నేడు అభివృద్ధిని కళ్ళారా చూసిన ప్రజలు నేడు ఓటు అనే ఆయుధంతో సీతక్క నాయకత్వానికి జై కొడుతున్నారు

## కన్హా శాంతి వనం ఆశ్రమాన్ని సందర్శించిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 15**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం హైదరాబాద్ నగర శివార్లలోని ఆధ్యాత్మిక కేంద్రమైన కన్హా శాంతివనం ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కన్హా ధ్యానమందిరం అధ్యక్షులు దాజీతో కలిసి దాదాపు నాలుగు గంటల పాటు ఆశ్రమాన్ని సందర్శించారు. కన్హాశాంతి వనంలో ఆధ్యాత్మిక, పర్యావరణ, విద్య, ఆరోగ్యపరమైన సదుపాయాలను గురించి సీఎంకు దాజీ వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన మందిరం, వెల్‌నెస్ సెంటర్, యోగా సదుపాయాలు, హార్ట్‌ఫుల్నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ అంతర్జాతీయ శిక్షణ అకాడమీని ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. అదే విధంగా చెట్ల సంరక్షణ కేంద్రం, వర్షపు నీటి సంరక్షణ, వ్యవసాయ క్షేత్రాలను కూడా సీఎం చంద్రబాబు సందర్శించారు. ధ్యాన మందిరం సందర్శన అనంతరం దాని రూపకల్పన, సామర్థ్యం, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత గురించి సీఎం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దాజీ నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు దేశ విదేశాల్లో ఆశ్రమం ద్వారా అందుతోన్న సేవలు, నిర్వహిస్తున్న కార్యకలాపాలను గురించి తెలుసుకున్నారు.

## హాయ్ ల్యాండ్‌లో గ్రూప్-1 మూల్యాంకనం

అమరావతి:గ్రూప్-1 మెయిన్ పరీక్ష మూల్యాంకనంలో అక్రమాలపై ఏర్పాటైన రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ కెజి శంకర్ ఆధ్వర్యాన స్వతంత్ర కమిటీ నివేదిక హైకోర్టుకు అందింది. జస్టిస్ శంకర్, బార్ కౌన్సిల్ మాజీ ఛైర్మన్ గంటా రామారావు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజేంద్ర ప్రసాద్‌తో కమిటీని హైకోర్టు గతంలో ఏర్పాటుచేసింది. హారుల్యాండ్‌లో మూల్యాంకనం జరిగిందో లేదో తేల్చేందుకు ఈ స్వతంత్ర కమిటీ వేసింది. ఒఎంఆర్ షీట్లపై మార్కులను నమోదు చేశారని, హాయ్ ల్యాండ్‌లో మూల్యాంకనం జరిగిందని కమిటీ నివేదికలో పేర్కొంది. నివేదిక ప్రతులను ఇరుపక్షాల న్యాయవాదులు ఇవ్వాలని రిజిస్ట్రీకి జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ ఎ హరిహరనాథ శర్మతో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది. ఇప్పటికే ఈ వ్యవహారంపై వాదనలు పూర్తి చేసి తీర్పును రిజర్వు చేసిన బెంచ్, కమిటీ నివేదిక అందుకోవడంతో మళ్లీ విచారణ చేస్తామని ప్రకటించింది.

# చదువు మార్కుల కోసం కాదు...!

## దేశ బంగారు భవిష్యత్తు కోసం...!

### చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు



**నివాస్ న్యూస్ ఎ హైదరాబాద్ డిసెంబర్ 15**

నేటి విద్యా వ్యవస్థ విద్యార్థులను జ్ఞానవంతులుగా కాకుండా, మార్కుల యంత్రాలుగా మార్చుతోందని ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. చదువు విద్యార్థుల మార్కుల కోసం కాదు, దేశాన్ని నిలబెట్టే బంగారు భవిష్యత్తు కోసం ఉండాలన్నారు. మన పిల్లలు రోబోలు కాదని, వారి మెదడు యంత్రం కాదని స్పష్టం చేసిన ఆయన, ర్యాంకులు – మార్కుల ఒత్తిడితో నడిచే విద్యా విధానం పిల్లల భవిష్యత్తుకే కాదు, దేశ భవిష్యత్తుకూ ప్రమాదంగా మారుతోందని హెచ్చరించారు. డా. ఏ.పీ.జె. అబ్దుల్ కలాం లాంటి మహెూన్నతులు ఒత్తిడి లేని విద్యా వాతావరణంలోనే ఎదిగారని గుర్తు చేశారు. కానీ నేటి వ్యవస్థలో పాఠ్యపుస్తకం స్థానంలో మెటీరియల్, అవగాహన స్థానంలో మార్కులు, ఆలోచన స్థానంలో ర్యాంకులు నిలిచాయని విమర్శించారు. షార్ట్‌కట్ పద్ధతుల్లో ఫలితాల కోసం పరుగులు పెట్టే ధోరణి విద్యను వ్యాపారంగా మార్చిందని, రెడీమేడ్ నోట్స్‌పై ఆధారపడే విద్యార్థులు విశ్లేషణ శక్తిని కోల్పోతున్నారని అన్నారు. దీంతో ఇంజనీర్లు తయారవుతున్నారే గానీ, దేశాన్ని నిర్మించే మేధావులు తయారవడం లేదని వ్యాఖ్యానించారు.

నిరంతర సమగ్ర మూల్యాంకనం (CCE) మార్కుల కోసం కాదు, మనిషి నిర్మాణం కోసం ఉండాలని, విద్యార్థిలో జ్ఞానం, నైపుణ్యం, విలువలు, వైఖరి సమగ్రంగా ఎదగాలని సూచించారు. ఉపాధ్యాయులు మార్కుల యంత్రాలుగా కాకుండా, విద్యార్థి ప్రతిభను వెలికి తీసే శిల్పులుగా మారాలని పిలుపునిచ్చారు.

తల్లిదండ్రులు మార్కులపై ఒత్తిడి పెంచకుండా, పిల్లల అభ్యాసాన్ని అర్థం చేసుకుని ప్రోత్సహించాలని, వైఫల్యాన్ని భయంగా కాక పాఠంగా మలచాలని సూచించారు.

ఈ సందర్భంగా శ్రీశ్రీ వేమన వాక్యాన్ని గుర్తు చేస్తూ, "చదువు జీవనానికి వెలుగు కావాలి, భారం కాకూడదు" అని స్పష్టం చేశారు.

జపాన్, చైనా లాంటి దేశాలతో పోటీపడాలంటే డిజిటల్ గురువులు కాదు, అర్థమయ్యే భాషలో అర్థమయ్యే బోధన అవసరమన్నారు. అప్పుడే విద్యార్థులు ముందుంటారని, దేశం ముందుకు సాగుతుందని తెలిపారు. మార్కుల కోసం చదువా– లేదా దేశం కోసం చదువా–అని ప్రశ్నిస్తూ తన సందేశాన్ని ముగించారు.

## వాజేడు,వెంకటాపూరం మండలాల్లో మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క





**ములుగు జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 15**

1.ఎడ్జర్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి చిచెదు సౌజన్య కి
2. మరికలా గ్రామ సర్పంచ్ అభ్యర్థి కురుసం నర్సయ్య కి
3. బెస్తగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మాదే భువనేశ్వరి కి
4. బీసీ మర్రిగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కి
5. అలూబాక గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి
6. వీరభద్రవరం గ్రామ సర్పంచ్ అభ్యర్థి వాసం సమ్మయ్య కి
7. పత్రపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కి
8. చొక్కాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి పికి
9. వెంకటాపూర్ మండలం తాటి స్రవంతి కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయా గ్రామస్థులను కోరిన రాష్ట్ర మంత్రి సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధినీ చూసి ఓటు వేయండి అని గత ప్రభుత్వంలో జరగని అభివృద్ధి ప్రజా ప్రభుత్వం ప్రతి కుటుంబంలో సంతోషాన్ని కలిగిస్తుందని ప్రతి గ్రామంలో అధికార పార్టీ సర్పంచిని ఎన్నుకుంటే గ్రామంలో అభివృద్ధి పనులు కచ్చితంగా చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు ఈ ప్రచారంలో మంత్రి సీతక్క వెంట భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు ,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ జిల్లా నాయకులు సీనియర్ నాయకులు ఆయా మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పవన్ కల్యాణ్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 15**

పల్నాడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. చిలకలూరిపేట శారద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 25 కంప్యూటర్లను బహుకరించారు. సొంత నిధులతో పాఠశాలకు కంప్యూటర్లు, అవసరమైన ఇతర ఫర్నిచర్‌ను అందజేశారు. ఈనెల 5న జరిగిన పేరెంట్స్ సమావేశంలో పవన్ సాయం చేస్తానని మాట ఇచ్చారు.

















## కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల స్వర్ణోత్సవాల నిర్వహణకు ప్రణాళికా సమావేశం.

### స్వర్ణోత్సవాల తేదీ ఖరారు 4వ తేదీ జనవరి 2026





**నివాస్ న్యూస్ పాల్వంచ**

కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల స్థాపించి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఈ రోజు కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల ప్రాంగణంలో ప్రణాళికా సమావేశం నిర్వహించారు. 1975 సంవత్సరంలో ప్రత్యేకంగా గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా, రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా ఆదర్శవంతమైన గురుకుల విద్యా విధానంతో, అద్భుతమైన అటవీ క్షేత్ర ప్రాంతమైన కిన్నెరసానిలో ఈ పాఠశాల స్థాపించబడింది. పేద,బడుగు,గిరిజన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే దూరదృష్టితో అప్పటి విద్యావేత్తలు ఈ విద్యాసంస్థను ప్రారంభించారు. ఈ గురుకుల పాఠశాల నుంచి ఇప్పటివరకు 40 బ్యాచ్‌ల టెన్త్ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణులై సమాజంలోకి అడుగుపెట్టారు. ఇక్కడ చదువుకున్న గిరిజన విద్యార్థులతో పాటు ఇతర వర్గాల విద్యార్థులు కూడా ఉపాధ్యాయులు, డాక్టర్లు, ఇంజనీర్లు,శాస్త్రవేత్తలు, పత్రికారంగ నిపుణులు, స్వయం ఉపాధి వ్యాపారవేత్తలు,వ్యవసాయ రంగంలో స్థిరపడిన రైతులుగా సమాజానికి విశేష సేవలందిస్తున్నారు.వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకొని సమాజ ప్రగతికి దోహదపడుతున్నారు. ఈ చారిత్రాత్మకమైన 50 ఏళ్ల ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.ఈ స్వర్ణోత్సవాలకు సుమారు 3000 మంది పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆహ్వానితులు పాల్గొంటారని అంచనా వేస్తూ ఏర్పాట్లపై చర్చించారు.2026 జనవరి 4వ తేదీ (ఆదివారం) స్వర్ణోత్సవాలను నిర్వహించేందుకు తీర్మానం చేయడంతో పాటు, కార్యక్రమాల నిర్వహణకు వేదికలు,ఏర్పాట్లపై పరిశీలన కూడా చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు,పనిచేసిన పూర్వ ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ స్వర్ణోత్సవాల్లో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శ్యాం కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ జీ.రమేష్, సీనియర్ పూర్వ ఉపాధ్యాయులు ఎన్. చక్రవర్తి ,ఎస్.కె.ఖాదర్,రమేష్ రెడ్డి దారావత్ వెంకన్న,పూర్వ విద్యార్థులు బి.రమేష్ రాథోడ్, పీక్లా,పడిగా సత్యనారాయణ,రవి రాథోడ్ శ్రీనివాస్,కత్తి శ్రీను, మాంజ్య,కృష్ణ గుగులోత్. రామకృష్ణ,పొడియం వెంకటేశ్వర్లు,రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పాల్వంచ లో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం

**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**



ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన త్యాగశీలి రాష్ట్ర సాధకుడు శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆ త్యాగశీలికి ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు చలవాది ప్రకాష్, వంకదారు నరసింహ కుమార్ నివాస్ న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు అని అందుకే ఆయనను అమరజీవి అని గౌరవంగా పిలుస్తారు అని ఆయన త్యాగంతోనే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు మార్గం సుగమమైంది అని పొట్టి శ్రీరాములు 16 మార్చి 1901న ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లాలో జన్మించారు అని చదువు ప్రధానంగా మద్రాస్‌లో జరిగింది అని తరువాత బొంబాయిలో శానిటరీ ఇంజినీరింగ్ చదివి గ్రేట్ ఇండియన్ రైల్వేలో మంచి జీతంతో ఉద్యోగం పొందారు అని 1920లలో భార్య,బిడ్డ వరుసగా మరణించడంతో ఆయన జీవితంపై విరక్తి చెంది ఉద్యోగానికి రాజీనామా చేసి ఆస్తి బంధువులకు ఇచ్చి గాంధీ ఆశ్రమం చేరారు అని స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీ భావాలకు ఆకర్షితుడై సబర్మతి ఆశ్రమంలో చేరి అహింస,ఉపవాస సాధనలను జీవిత భాగంగా చేసుకున్నారు అని 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు అని అంతేకాకుండా 1941–42లో వ్యక్తిగత సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా పాల్గొని మూడుసార్లు జైలు కి వెళ్లారని.సామాజిక సేవ, హరిజనోద్యమం, కులమత భేదాలు పట్టించుకోకుండా ఎవరి ఇంటైనా భోజనం చేసి సమానత్వాన్ని ఆచరణలో చూపేవార ని హరిజనులపై వివక్షను వ్యతిరేకిస్తూ ఆలయ ప్రవేశం కోసం పలు సార్లు నిరాహార దీక్ష చేశారని 1946లో నెల్లూరు మూలపేట వేణుగోపాలస్వామి ఆలయంలో దళితులకు ప్రవేశ హక్కు కల్పించేలా ఆమరణ దీక్ష చేసి విజయం సాధించారు.ఆంధ్ర రాష్ట్రం కోసం నిరాహార దీక్ష తెలుగు వారికి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం జరుగుతున్న ఆలస్యం,ప్రధానంగా మద్రాసు నగర హక్కుపై వివాదం, ఆయనను తీవ్రంగా కలిచివేసింది.1952 అక్టోబర్ 19న మద్రాస్‌లో బులుసు సాంబమూర్తి నివాసంలో ఆంధ్ర రాష్ట్ర సాధనకు ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు.ఉపవాసం రోజురోజుకూ తీవ్రమవుతున్నా ప్రభుత్వం స్పందించక,56 రోజులకుపైగా నిరాహార దీక్ష కొనసాగించిన తర్వాత 1952 డిసెంబర్ 15న మద్రాస్‌లోనే ఆయన పరమపదించారు.ఆయన మరణంతో ఆంధ్ర ప్రాంతంలో అల్లర్లు,భారీ నిరసనలు చెలరేగి, తెలుగు ప్రజల ఆవేదన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.ఈ ప్రజా ఒత్తిడితో కేంద్రం వేరుగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించగా,1953 అక్టోబర్ 1న మద్రాసు నుంచి వేరుగా ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించింది.ఆయన స్మారకార్థం ఆంధ్ర రాష్ట్రం తరువాత విస్తరించి ఏర్పడిన రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ అని పేరు వచ్చింది, అనేక రహదారులు, సంస్థలు, విద్యాసంస్థలకు ఆయన పేరు పెట్టారు అని తెలియజేశారు.ఈ మహనీయుని అడుగుజాడలో అందరూ నడవాలి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చలవాది ప్రకాష్ తెలంగాణ స్టేట్ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, ఆర్యవైశ్య మహాసభ టౌన్ అధ్యక్షులు తాటికొండ సురేష్ ఆర్యవైశ్య మహాసభ టౌన్ సెక్రెటరీ ఉప్పల వెంకటేశ్వర్లు బచ్చు శ్రీనివాస్, వంకదార ఇందిరా,రేపాక పద్మజ, గుబ్బ దుర్గ,కొప్పరపు వీరబాబు, ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, చిల్లంచర్ల గిరిధర్, చుండూరు శ్రీనివాస్, పండ్ల కొట్టు వెంకన్న,ఆర్యవైశ్య పాల్వంచ టౌన్ సభ్యులు, వంకదారు నరసింహ కుమార్ సార్, నెమలిపురి ఉపేందర్, పాల్గొన్నారు

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (107) ఫిర్యాదులు దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు.





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:- జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (107) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలన్నారు.9 ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సిఎంఓ ప్రజావాణి పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు....

## వనజీవి రామయ్య మూవీలో భద్రాద్రి బుడ్డోడు...

### వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న విశ్వామిత్ర చౌహాన్



**నివాస్ న్యూస్ చుంచు పల్లి**

పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న విశ్వామిత్ర చౌహాన్ వనజీవి రామయ్య మూవీ కథానాయకుడు బ్రహ్మజీ తో కథానాయిక నాగమణి గతో కలిసి వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల సంఘం లక్ష్మీబాయి ప్రభుత్వ బాలికల పాఠశాలలో 1292 వ మొక్కగా తెల్ల అంజీర మొక్కలు నాటారు.వనజీవి మూవీలో విశ్వామిత్ర చౌహాన్ పై ప్రత్యేక పాత్ర ఉండటం విశేషం..

## విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి.. పి ఈ టీ బి గోపాలం




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెకరెటరీ రీతు రాజ్ తోమర్ ,తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ .ఐలయ్య ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం సెయింట్ మార్క్స్ హై స్కూల్ లో ఈ నెల13, 14 తేదీలలో రాష్ట్రస్థాయి అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ షూటింగ్ బాల్ క్రీడలలో, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మహిళల జట్టు రఫున, నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ క్రీడాకారిణులు:-పిడి ,టీ. అవంతి , , శ్రీజ , స్రవంతి, దివ్య, ప్రవీణ, అనూష, జోష్న, గాయత్రి పాల్గొని అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా ఉమెన్స్ షూటింగ్ బాల్ పోటీలలో నాలుగో స్థానం పొంది, మెడల్స్ ,సర్టిఫికెట్స్ పొందినట్లు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ మన భారత ప్రధాని నరేంద్ర మోడీ అస్మిత ఖేలో ఇండియా క్రీడలను ప్రవేశపెట్టడం ముఖ్య ఉద్దేశం, మహిళలు , బాలికలు క్రీడారంగంలో రాణించే విధంగా వారికి క్రీడలలో మెరుగైన శిక్షణ ఇచ్చి గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికితీయుటకు అస్మితాకేలో ఇండియా క్రీడలను ప్రవేశపెట్టారని, వాటిని బాలికలు, మహిళలందరూ సద్వినియోగం చేసుకోని, స్పోర్ట్స్ కొట్టాలో ఉద్యోగాలు పొందాలని ఆయన తెలిపారు. అస్మిత ఖేలో ఇండియా మహిళల రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో మెడల్స్ సాధించిన మహిళలను, అందుకు కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ అవంతిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. ఐలయ్య, ఉపాధ్యక్షుడు బి. గోపాలం , వికారాబాద్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ బాధ్యులు ఎం. రాములు, కే. ఆంజనేయులు, శ్రీ రాములు, చంద్రమోహన్ , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యాంజనేయులు, ఎస్. రమేష్ కుమార్, ఆయా కళాశాలల ఫిజికల్ డైరెక్టర్స్ రజిని, రమ్య ,అవంతి, ఉపాధ్యాయ బృందము అభినందించారు.

## బస్తీ దవాఖానా రాంపల్లి నుండి తొలగించొద్దని కలెక్టర్ కి డిఎంహెచ్ఓ కి విజ్ఞప్తి చేసినా నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాగారం సర్కిల్ నివాస్ న్యూస్ ప్రతినిధి:- ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల అనారోగ్యం తో బాధపడవద్దని కేంద్ర ప్రభుత్వం నిధులతో రాష్ట్రాలకు బస్తీ దావకాన అనే పేరుతో సేవలందిస్తున్నటి కీ వాటిమీద పెత్తనం రాష్ట్ర ప్రభుత్వానిదే. మేడ్చల్ జిల్లాలోని అత్యధికంగా రాంపల్లి బస్తీ దావాఖన లో పేద మధ్యతరగతి ప్రజలు వైద్య సేవలు పొందుతున్నారు అక్కడ నుంచే వేరే చోటకు దాదాపు నాలుగు కిలోమీటర్ల ఎలా వెళ్లగలరని ప్రశ్నించారు. పల్లె దవకాణను ఆఫీస్ కి మార్చకుండా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మరో బస్తీ దవాఖానా ఏర్పాటు చేయకుండా, యు పి హెచ్ సి, కేంద్ర ప్రభుత్వం నిధులతో, 1 కోటి 40,,నలభై లక్షలు రూపాయలు ఖర్చుతో నిర్మించిన హాస్పిటల్ ని, ఈ రాష్ట్ర కాంగ్రెస్ దివాలా ప్రభుత్వం సిబ్బందిని నియమించ్చకుండా నిధులు లేవని సాకుతో నిర్మాణం పూర్తి అయిన ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదు నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామక్కపేట రవీందర్ రెడ్డి,నక్క కిషోర్ గౌడ్ , మెరుగు శ్రీనివాస్ రెడ్డి, రాజు గౌడ్, పాల్గొనడం జరిగింది....

## ఎన్నికల సిబ్బందికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి ఎంపీడీవోకు తపస్ వినతి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మూడవ విడతలో పాల్గొనే ఎన్నికల సిబ్బందికి అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోకు వినతి పత్రం అందించారు. ఎన్నికలు ముగిసిన తర్వాత సిబ్బంది స్వంత గ్రామాలకు వెళ్లే విధంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన రెమ్యూనరేషన్ అందించాలని, పసి పిల్లలు ఉన్న తల్లులకు, అనారోగ్యంతో ఉన్న వారికి, , అత్యవసరమున్న ఉపాధ్యాయులకు, కోరారు. మూడు విడతలు ఎన్నికలు కేటాయించబడ్డ మహిళా ఉపాధ్యాయులను మినాయించాలని కోరారు.జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి, నరసింహ మండల గౌరవ అధ్యక్షులు నర్సింలు అధ్యక్ష కార్యదర్శులు రవీందర్, రాకేష్, మోహన్ రావు సత్యనారాయణ రెడ్డి రవీందర్ రెడ్డి, సురేష్, తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ ఎన్నికలు ఎస్ఐ ఉద్యోగానికి రాజీనామా (వి ఆర్ ఏ) ఆప్కె ఎన్నికల్లో.

**సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 15**



ఎస్ఐ ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్ మద్దతుతో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యరి ఉత్తమ్ పద్మావతి మద్దతు తెలిపినా తప్పని ఓటమి సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామంలో పంచాయతీ ఎన్నికల కోసం ఎస్ఐ ఉద్యోగానికి రాజీనామా చేసిన వెంకటేశ్వర్లు ఎన్నికల్లో ఉత్తమ్ పద్మావతి మద్దతు తెలిపినా, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవిచూసిన వెంకటేశ్వర్లు

# నాగారం వెస్ట్ గాంధీనగర్ కాలనీ ఫేస్ టు నందు కాలనీ వాసుల సమావేశంలో కాలనీ నూతన కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది...



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా , డిసెంబర్ 15, నివాస్ న్యూస్ ప్రతినిధి:- కీసర మండలం, నాగారం వెస్ట్ గాంధీనగర్ కాలనీ ఫేస్ టు నందు కాలనీ వాసుల సమావేశంలో కాలనీ నూతన కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. రోడ్ నెంబర్ 3 నుంచి 6 వరకు గల రోడ్డులో ఉన్న వాళ్ళు అందరికీ సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జి నర్సింగ్ రావు, ఉపాధ్యక్షుడు ఎన్ సాయి రమేష్, ప్రధాన కార్యదర్శి డి కృష్ణారెడ్డి, కోశాధికారి వి రవి చారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ ప్రసాద్, శివ కిరద్, జాయింట్ సెక్రెటరీ గోపాల్ రెడ్డి, దినేష్, సలహాదారులు ఎస్ యాదగిరి, బాల్రెడ్డి, ఏం ముత్యాలు, జి అశోక్ గౌడ్, కే కనకయ్య, కే చంద్రయ్య, సంస్కృతిక కార్యదర్శి కన్నారెడ్డి, గిరిజ, సంధ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కే వెంకటేష్, శ్రీధర్ కాంతం, సాయికుమార్, రవీందర్ రెడ్డి, శంకర్ గౌడ్, శివ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి 16వ డివిజన్‌కు 'కుషాయిగూడ డివిజన్'గా పేరు మార్చాలంటూ భారీ ధర్నా



నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా కుషాయిగూడ డిసెంబర్ 15 ప్రతినిధి

జిహెచ్ఎంసి 16వ డివిజన్‌కు కుషాయిగూడ డివిజన్‌గా పేరు మార్చాలని డిమాండ్ చేస్తూ కుషాయిగూడ బస్ స్టాప్ నుంచి ర్యాలీగా వెళ్లి కాప్రా సర్కిల్ కార్యాలయం ఎదుట కుషాయిగూడ వాసులు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు గంటల పాటు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు సిసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కుషాయిగూడ హెూల్‌సేల్ వర్తక వ్యాపారులు, కూరగాయల మార్కెట్ వ్యాపారులు, కాంట దుకాణదారులు, అలాగే వివిధ కాలనీల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నాగార్జున నగర్, సాయినగర్, కృష్ణారెడ్డి నగర్, హనుమాన్ నగర్, వైష్ణవి ఎన్‌క్లేవ్, ఇందిరా నగర్, సోనియా నగర్, పద్మావతి కాలనీ, శుభోదయ కాలనీ, శివసాయి నగర్, వీఎన్ రెడ్డి నగర్, మీనాక్షి నగర్ తదితర కాలనీల సభ్యులు, యువకులు, మహిళలు ఈ ధర్నాలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. అనంతరం కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డీసీ జగన్ కి వినతి పత్రం సమర్పించారు. జిహెచ్ఎంసి 16వ డివిజన్‌కు కుషాయిగూడ డివిజన్‌గా పేరు మార్చాలని, అలాగే శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని కూడా 16వ డివిజన్ పరిధిలోకి తీసుకురావాలని ఆ వినతి పత్రంలో కోరారు.

# మక్తల్ మండల కేంద్రంలో పలు గ్రామాల్లో ప్రచారంలో పాల్గొన్న మంత్రి సతీమణి వాకిటి లలితమ్మ



మక్తల్ నియోజకవర్గం కృష్ణా, మక్తల్ మండలాల్లోని పలు గ్రామాల్లో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలితమ్మ హెూరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కృష్ణ మండల కేంద్రం, ఖున్సు, కొత్తపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మక్తల్ మండలంలోని కర్ని, చిట్యాల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించి శ్రీహరి నాయకత్వంలో గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. లలితమ్మ పర్యటించిన అన్ని గ్రామాల్లో ప్రజలను ఆమె ఆప్యాయంగా పలకరించారు. లలితమ్మ ప్రచారానికి పెద్ద ఎత్తున మహిళలు హాజరయ్యారు.

# విధి నిర్వహణతోపాటు వృద్ధ ఓటర్లకు సాయం చేస్తున్న నారాయణపేట పోలీసులు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికల్లో మానవతా సేవలో పోలీసులు వృద్ధులు, వికలాంగులకు చేయూతనిస్తూ బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు. నారాయణపేట, దామరగిద్ద ధన్వాడ మరికల్ మండలాల పరిధిలో జరుగుతున్న గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తుతో పాటు ప్రజలకు సహాయం చేస్తూ పోలీసులు తమ సేవలను మరింత విస్తరించారు. ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధ, వికలాంగ ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. కర్రలు పట్టుకుని నెమ్మదిగా వచ్చేవారికి చేయి పట్టుకొని సహాయం చేయడం, వీల్చైర్పై వచ్చిన వికలాంగులను బూత్ వరకు తీసుకెళ్లడం, నీళ్లు అందించడం, క్యూలో నిలబడలేని వారికి ముందుగా సహాయం చేసేలా మార్గనిర్దేశం చేయడం వంటి సేవాభావంతో విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు సిబ్బంది చురుకుగా వ్యవహరిస్తూ, శాంతియుత మరియు నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు కట్టుబడి ఉన్నారు. ఎన్నికల విధుల్లో పాటించాల్సిన కోడ్ ఆఫ్ కండక్ట్ను పూర్తి స్థాయిలో పాటిస్తూ, ప్రజలు ఎటువంటి భయం లేదా ఒత్తిడి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని చర్యలు చేపట్టారు. వృద్ధులు, వికలాంగులకు పోలీసుల ఈ సేవలు స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి. ఎన్నికల రోజున బందోబస్తుతో పాటు మానవతా సేవలందించడం ద్వారా పోలీసులు ప్రజలకు చేరువై సేవాస్ఫూర్తిని మరొకసారి చాటిచెప్పారు.

# బానోత్ శ్రీనివాస్ కు మొక్కలు వితరణ చేసిన ప్రకృతి ప్రేమికుడు ఏటీఈసీ జిల్లా అధ్యక్షుడు బాలు నాయక్



నివాస్ న్యూస్ చుంచుపల్లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని బానోత్ శ్రీనివాస్ నివాసంలో మొక్కలను అందించిన ఏటిఈసి జిల్లా అధ్యక్షుడు బాలు నాయక్. అనంతరం దీక్షిత, రోహిత్ చిన్నారులు మిత్ర బృందం కలిసి మొక్కలు నాటారు. ఇప్పటికీ తన ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# వైఎస్ఆర్ వల్లే కాంగ్రెస్‌లో చేరాను,హరీష్ రావు కాదు జగ్గరెడ్డి.



సంగారెడ్డి, డిసెంబర్ 15,నివాస్ న్యూస్...మాజీ మంత్రి హరీష్ రావుపై వ్యక్తిగత కోపం వల్లే తాను పార్టీలో చేరానని కె. కవిత చేసిన వాదనను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జగ్గ రెడ్డి తీవ్రంగా ఖండించారు, ఆ ప్రకటన "తప్పుడుది మరియు తప్పుదారి పట్టించేది" అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఆహ్వానించిన తర్వాత తాను కాంగ్రెస్‌లో చేరానని ఆయన అన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన శ్రీ జగ్గ రెడ్డి, టీఆర్ఎస్ నుంచి వైదొలగాలనే తన నిర్ణయానికి శ్రీ హరీష్ రావుతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. "హరీష్ రావు రాజకీయాలు, నా రాజకీయాలు పూర్తిగా భిన్నమైనవి. నేను కోపంతో లేదా ఆయనపై వ్యతిరేకతతో పార్టీని వీడలేదు" అని ఆయన స్పష్టం చేశారు. శ్రీమతి కవితపై విమర్శలు గుప్పిస్తూ, కేసీఆర్ కుమార్తెగా రాజకీయాల్లో ఎదిగారని, అయితే ఆయన స్వతంత్రంగా తన రాజకీయ జీవితాన్ని నిర్మించుకున్నారని అన్నారు. "నన్ను అనవసరంగా మీ అంతర్గత వివాదాల్లోకి ఎందుకు లాగుతున్నారు"

# తెలంగాణ ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా "కూరగాయల సాగులో మెలకువలు" అనే శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నుండి 3రోజుల పాటు ఇండో ఇజ్రాయిల్ అగ్రికల్చర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహిచడం జరుగుతుందని ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి అన్నారు...





మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:- వాతావరణానికి అనువైనటువంటి వంగడాల పెంపకం, కూరగాయల నిలువ కాలాన్ని పెంచడానికి, పంట అనంతరం తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల పై తెలంగాణ ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా "కూరగాయల సాగులో మెళకువలు" అనే శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నుండి 3రోజుల పాటు ఇండో ఇజ్రాయిల్ అగ్రికల్చర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహిచడం జరుగుతుందని ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి అన్నారు. సోమవారం సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఫర్ వెజిటెబుల్స్ అండ్ ఫ్లవర్స్ అనే కార్యక్రమాన్ని జీడిమెట్లలో నిర్వహించిన కార్యక్రమంలో కూరగాయల పెంపకంలో నిపుణులైన ఇజ్రాయిల్ ఎంబస్సీ అగ్రికల్చర్ అటాచ్ మాషావ్ ఉరిరాబిన్ స్టీన్, డ్యానిల్ హదాద్ ఎంబస్సీ ఆఫ్ ఇజ్రాయిల్, జిల్లా ఉద్యాన శాఖాధికారి శ్రీధర్, 12 రాష్ట్రాల నుండి 40 మంది ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం కూరగాయలు, పూలు పండించేరైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టిరహిత కూరగాయల సాగు పై శిక్షణ ఇవ్వడంతో పాటు బిందుసేద్యం యొక్క ప్రాముఖ్యత గురించి, నీటిలో కరిగే ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేస్తారన్నారు. వాతావరణానికి అనుగుణంగా వంగడాల గురించి, కూరగాయలు ఎక్కువ కాలం నిల్వ ఉండేందుకు తీసుకోవలసి జాగ్రత్తల పై, పంట కోత అనంతరం తీసుకోవలసిన పద్ధతుల గురించి ప్రతినిధులు సుబ్బారావు, శేశ్ నాథ్ వివరించారు. కూరగాయలలో నులిపురుగుల నివారణకు తీసుకోవలసిన సూచనలు సలహాలు పిడి.మాణిక్యరావు తెలిపారు. భారత ప్రభుత్వ అగ్రికల్చర్ పిడి బ్రహ్మ దేవ్ మాట్లాడుతూ కూరగాయల అంటుకట్టుట సూత్రాలు మరియు అభ్యాసం, కూరగాయలు పూల సాగులో చాలా రకాలు మరియు వాటి ఉపయోగాల గురించి వివరించారు. డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ శ్రీమతి యాస్మిన్ బాషా, ఐఎఎస్ దృశ్యమాధ్యమ మీడియా ద్వారా వర్చువల్ గా ఈ కార్యక్రమానికి విచ్చేసిన అధికారులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రసంగిస్తూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు...

# పాల్వంచ ఒడ్డుగూడెం లోని శ్రీ ముత్యాలమ్మ తల్లి గుడి 12వ వార్షికోత్సవం పూర్తయిన సందర్భంగా 16 రోజుల పండుగ వైభవంగా జరిగింది





నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:పాల్వంచ పట్టణం ఒడ్డుగూడెం లో 200 సంవత్సరాల కు పూర్వం వెలసి పాల్వంచ ప్రజలచే పూజలు అందుకుంటూ పిలిస్తే పలికే దైవంగా ఉన్న ముత్యాలమ్మ తల్లి మూలమూర్తులను విజయవాడ శ్రీ కామాక్షి దేవి పూజా పీఠం పీఠాధిపతులు ఆచార్య విశ్వకర్మ శ్రీ కందుకూరి వేంకట గోవిందేశ్వర శర్మ గారిచే 1999వ సంవత్సరంలో నూతన గద్దె పై పునః ప్రతిష్ట జరిపి,వాటి వెనక 2014లో శిలా విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించబడింది.విగ్రహ ప్రతిష్ట జరిగిన మార్గశిర శుద్ధ దశమినాడు ప్రతి సంవత్సరం భక్తులచే వార్షికోత్సవం నిర్వహింపబడుతుంది.ఈ సంవత్సరం 12వ సంవత్సరం గాన అష్టబంధన సమర్పణ పూర్వక మహాకుంభాభిషేకం మరియు విమాన గోపురానికి అభిషేకం పూర్వ ప్రతిష్టా చార్యులు శ్రీ కందుకూరి వేంకట గోవిందేశ్వర శర్మ కుమారుడు ఆగమ శాస్త్ర పండితులు బహుగ్రంథకర్త శ్రీశైల దేవస్థాన విద్వాంసులు కందుకూరి వెంకట సత్య బ్రహ్మాచార్య ఆధ్వర్యంలో నిర్వహింపబడింది. ఈ 12వ వార్షికోత్సవ కార్యక్రమం జరిగి 16 రోజులైన సందర్భంగా 16 రోజుల పండుగను దేవాలయంలో అత్యంత వైభవంగా భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీశైలం దేవస్థాన విద్వాంసులు కందుకూరి వెంకట సత్య బ్రహ్మాచార్య ఆధ్వర్యంలో భక్తులచే గంగానమ్మ ముత్యాలమ్మ,పోలేరమ్మ మూర్తులకు పసుపు కుంకుమలతో అభిషేకం,సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. మంగళహారతి, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారని ఒడ్డుగూడెం ముత్యాలమ్మ భక్త బృందం బాధ్యులు కొలవెన్ను దుర్గారావు లక్ష్మి దంపతులు తెలియజేశారు.

# కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్ గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.మధుకర్.

విద్యార్థులతో పలు విద్య అంశాలు చర్చించిన
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదోన్నతితో మొదటి సారి స్కూల్ సందర్శన
సందర్భంగా పచ్చని మొక్కను అందజేసిన పాఠశాల హెచ్.ఎం మరియు ఉపాధ్యాయులు.






నివాస్ న్యూస్ పాల్వంచ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ ను సందర్శించిన గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. మధుకర్. ఈ సందర్భంగా పాఠశాలలో మరియు హాస్టల్ లో ఉన్న సివిల్ వర్క్ సమస్యల పై ప్రతిపాదనల కోసం చర్చించారు. అప్రోచ్ రోడ్డు నిర్మాణం,ప్రహరీ గోడ,బాత్రూమ్, లెట్రిన్,గేట్ తదితర విషయాల పై సమగ్రంగా చర్చించారు. ఉన్నత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.మధుకర్ హామీ ఇచ్చారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పరీక్ష సమయం దగ్గర పడుతున్నందున ఆరోగ్యంగా ఉండి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి పరిసరకు సిద్ధం కావాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులను సబ్జెక్టు పరంగా కొన్ని ప్రశ్నలు అడిగే సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా 100% ఫలితాలకు కృషి చేయాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్.చందు,ఉపాధ్యాయులు నపావట్ బాలు, వి డి. బాల సుబ్రమణ్యం,స్వరూప రాణి,ఇంగ్లీష్ బాలు,కోటేశ్వర రావు,రాంధాన్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# వీరేశైవ (లింగయత్) సర్పంచుల ఘన విజయం



సంగారెడ్డి,డిసెంబర్ 15,నివాస్ న్యూస్...

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో వీరేశైవ (లింగయత్) సమాజానికి చెందిన అభ్యర్థులు ఘన విజయం సాధించారు. రెండు విడతలుగా జరిగిన ఎన్నికల్లో పలువురు అభ్యర్థులు ప్రజల విశ్వాసాన్ని చూరగొని సర్పంచులుగా ఎన్నికయ్యారు. ఈ ఫలితాలు జిల్లాలో వీరేశైవ సమాజ ఐక్యతను, ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని చాటుతున్నాయని జిల్లా సమాజ అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు తెలిపారు. గెలుపొందిన సర్పంచులకు 21 వ తారీకు తర్వాత వీరశైవ జిల్లా సమాజం కమిటీ పక్షాన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు.

# చింతపల్లి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్







సీరోల్ డిసెంబర్ 15(నివాస్ న్యూస్) మండలంలోని చింతపల్లి. పెదలాల తండా గ్రామంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ పాల్గొన్నారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామంలో పర్యటించిన ఆయన, ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును వివరించారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయని తెలిపారు. తమ నియోజకవర్గ అభివృద్ధి ఎల్లప్పుడూ తనకు అత్యంత ప్రాధాన్యత అని, త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామస్తులు వెల్లడించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి వెంటనే తీసుకెళ్లి పరిష్కారం కోసం చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# త్వరలో ఢిల్లీలో అఖండ-2 ప్రదర్శన.



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 15

ప్రధాని అఖండ-2 సినిమాని చూడబోతున్నారు : దర్శకుడు బోయపాటి శ్రీను

# కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో మంత్రి నారా లోకేష్ భేటీ

## నైపుణ్య గణన కి సహకారం అందించాలని కోరిన మంత్రి నారా లోకేష్

## వివిధ ప్రాజెక్టులపై చర్చించిన మంత్రి



ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 15

ఢిల్లీ: కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులపై చర్చించారు. రాష్ట్రం లో నైపుణ్య గణన కోసం అత్యాధునిక ఏఐ టెక్నాలజీ తో రూపొందించిన నైపుణ్యం పోర్టల్ గురించి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వివరించారు. మంగళగిరి లో నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్, అందులో ఎదుర్కున్న సమస్యలు అధిగమించడానికి ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానం తీసుకొచ్చాం అని వివరించారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే నైపుణ్య గణన కు కేంద్ర సహాయం కావాలని లోకేష్ కోరారు. దీనికి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులకు అద్భుతమైన వేదికగా ఏర్పాటుచేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు MeitY స్టార్టప్ హబ్ మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో AVGC-XR, WAVEX ఫ్రేమ్‌వర్క్ కింద InnoXR యానిమేషన్, AR/VR, Immersive Technologies కోసం సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు సహకారం అందించండి. ఇండియా ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) మిషన్ కింద రాష్ట్రంలో ఏఐ విస్తృతి వేగవంతానికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీలు ఉన్నారు.

# దిల్లీలో తీవ్రమైన పొగమంచు.. ప్రధాని మోదీ విదేశీ పర్యటనలో జాప్యం



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 15

దిల్లీని తీవ్రమైన పొగమంచు కమ్మేసింది. దీంతో ఇక్కడి విమానాశ్రయంలో పలు సర్వీసుల్లో ఆలస్యం ఏర్పడింది. దీనిపై ఇండిగో, ఇతర విమానయాన సంస్థలు ప్రయాణికులకు అడ్వైజరీలు జారీ చేశాయి. ఈక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మూడు దేశాల పర్యటనలో జాప్యం ఏర్పడింది. మోదీ నేడు మూడు దేశాల పర్యటనకు వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు విదేశీ పర్యటన చేయనున్నారు. సోమ, మంగళ వారాల్లో జోర్డాన్‌లో.. మంగళ, బుధ వారాల్లో ఇథియోపియాలో.. 17, 18 తేదీల్లో ఒమన్‌లో పర్యటించనున్నారు.

# విమాన టికెట్ ఛార్జీలను నియంత్రిస్తామంటూ కేంద్రం భరోసా



ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 15

పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ రాజ్యసభలో కీలక వ్యాఖ్యలు.లి టారిఫ్ మానిటరింగ్ యూనిట్‌ను మరింత పటిష్ఠం చేస్తాం.. ముఖ్యమైన సందర్భాల్లో టికెట్ ఛార్జీలను పెంచడం సరికాదు. ఇలాంటి పరిస్థితి రాకుండా నివారించే ప్రయత్నం చేస్తున్నాం. విమాన టికెట్ రేట్లు ఎక్కువ ఉన్నాయనిపిస్తే ప్రయాణికులు ఆ స్క్రీన్ షాట్లను కూడా మాకు పంపొచ్చు. అంతర్జాతీయ రూట్లలో రేట్లను కూడా మానిటర్ చేస్తున్నాం పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

# గొల్ల బుద్ధారం గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన సుంకరి కిరణ్

## గొల్ల బుద్ధారం న్యూ తండా గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన అజ్మీర జయపాల్





భూపాల్ పల్లి జిల్లా 15 నివాస్ న్యూస్ ప్రతినిధి:-

భూపాల్ పల్లి జిల్లా డిసెంబర్ 14న స్థానిక సంస్థల ఎలక్షన్ లో గొల్ల బుద్ధారం గ్రామ సర్పంచ్ గా సుంకరి కిరణ్ ఘనవిజయం సాధించగా గొల్లబుద్ధారం న్యూ తండా గ్రామ సర్పంచ్ గా అజ్మీర జయపాల్ ఘన విజయం సాధించడం జరిగింది సుంకరి కిరణ్ అజ్మీర జయపాల్ విజయానికి సహకరించిన గ్రామ ప్రజలకు మహిళలకు యూత్ నాయకులకు కుల సంఘాల నాయకులకు ఉద్యోగస్తులకు ఎక్కడెక్కడో నుండి వచ్చి స్థానిక ఎలక్షన్లో మా గెలుపు కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న సుంకరి కిరణ్ అజ్మేర జయపాల్ మాపై నమ్మకంతో మా విజయానికి సహకరించిన గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటూ మాపై నమ్మకంతో మాకు గెలిపించిన గ్రామ ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఇలాంటి సమస్యలు ఉన్న మా సమస్యగా పరిష్కరిస్తామని గొల్ల బుద్ధారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని మా వంతు సహకారం అందిస్తామని చెప్పడం జరిగింది మా విజయానికి సహకరించిన పెద్దలందరికీ మరొక్కసారి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటూ మేము ప్రజలకు అందుబాటులో



ఎల్లవేళలా ఉంటామని చెప్పిన గొల్ల బుద్ధారం సర్పంచ్ సుంకరి కిరణ్ మరియు గొల్ల బుద్ధారం న్యూ తండా నూతన సర్పంచ్ అజ్మీర జయపాల్...

# తిహార్ జైలు తరలింపు దిశగా ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 15

దక్షిణ ఆసియాలోనే అతిపెద్ద కారాగారంగా గుర్తింపు పొందిన ఢిల్లీలోని తిహార్ జైలును మరో ప్రాంతానికి తరలించేందుకు ఢిల్లీ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ విషయాన్ని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా తాజాగా వెల్లడించారు. ఖైదీల సంఖ్య సామర్థ్యాన్ని మించిపోవడం, భద్రతా సమస్యలు, అలాగే మౌలిక సదుపాయాలపై పెరుగుతున్న ఒత్తిడే ఈ నిర్ణయానికి కారణమని ఆమె స్పష్టం చేశారు. సుమారు 10 వేల మంది ఖైదీల సామర్థ్యం ఉన్న తిహార్ జైలులో ప్రస్తుతం 19 వేల మందికిపైగా ఖైదీలు ఉండటం ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఈ అధిక భారం వల్ల జైలు నిర్వహణ, భద్రత, ఖైదీల జీవన పరిస్థితులపై ప్రతికూల ప్రభావం పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఆధునిక సౌకర్యాలు, మెరుగైన భద్రతా ఏర్పాట్లతో కూడిన కొత్త జైలును నగరానికి బయట ప్రాంతంలో నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఖైదీల మానవ హక్కులు,




సురక్షిత జీవన పరిస్థితులు, జైలు సిబ్బందికి అనుకూల వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ మార్పు చేపట్టనున్నట్లు ఢిల్లీ ప్రభుత్వం తెలిపింది. తిహార్ జైలు తరలింపు నిర్ణయం దేశవ్యాప్తంగా చర్చకు దారితీయగా, ఇది జైలు సంస్కరణల దిశగా కీలక అడుగుగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# రవీంద్రభారతిలో ఎస్‌పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ

హైదరాబాద్ నివాస్ న్యూస్

డిసెంబర్ 15 సంగీత ప్రపంచానికి చిరస్థాయిగా నిలిచిన గానగంధర్వుడు ఎస్‌పీ బాలసుబ్రహ్మణ్యం స్మృతిని నిలిపేలా రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, ఎస్‌పీబీ స్వరం తరతరాలకు స్ఫూర్తినిస్తుందని, భారతీయ సంగీతానికి ఆయన చేసిన సేవలు అమూల్యమని కొనియాడారు. భాష, ప్రాంతం అనే తేడా లేకుండా కోట్లాది హృదయాల్లో స్థానం




సంపాదించుకున్న గాయకుడు ఎస్‌పీబీ అని అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, కళాకారుల సేవలను గౌరవించడమే సమాజ బాధ్యతని పేర్కొన్నారు. ఎస్‌పీబీ విగ్రహావిష్కరణతో రవీంద్రభారతి కళా కేంద్రానికి మరింత శోభ చేకూరిందన్నారు.కార్యక్రమంలో కళారంగ ప్రముఖులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎస్‌పీబీకి నివాళులు అర్పించారు.

# విదేశీ పర్యటనలో ప్రధాని మోడీ




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 15

జోర్డాన్‌లోని అమ్మాన్‌ను చేరుకున్న మోడీ. ప్రధాని మోడీకి ఘనస్వాగతం పలికిన జోర్డాన్ పి. ఎం జోర్డాన్ రాజు అబ్దుల్లా ఇబ్న్ అల్ హుస్సేన్, ప్రధాని జాఫర్‌తో సమావేశం. ప్రవాస భారతీయులతో సమావేశం కానున్న ప్రధాని మోడీ.

# స్కూల్‌కు రివాల్వర్ తెచ్చిన విద్యార్థి ప్రధానోపాధ్యాయుడికి బెదిరింపు

భువనేశ్వర్/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 15 ఒరిస్సా భువనేశ్వర్ లో ఒక విద్యార్థి స్కూల్‌కు రివాల్వర్ తెచ్చాడు. తనను తిట్టిన ప్రధానోపాధ్యాయుడ్ని ఆ గన్‌తో బెదిరించాడు. ఎరా ? నేను ఇక్కడ చదువుకొన్నంత కాలం నన్ను బెదిరించకూడదు.. క్లాస్ లో నన్ను తిట్టకూడదు.. నాకు ఎక్కువ మార్కులు వేయాలి లేదంటే.. ఇందులోని బులెట్ నీ తలలోకి గుండెల్లోకి పంపిస్తాను ? అని స్ట్రాంగ్ వార్ణింగ్ ఇచ్చాడు.ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ బాలుడ్ని అదుపులోకి తీసుకున్నారు. రివాల్వర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాలోని కేంద్రపారా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కొరువాలోని ప్రభుత్వ హైస్కూల్‌లో 14 ఏళ్ల బాలుడు 9వ తరగతి చదువుతున్నాడు. శనివారం దేశీయ రివాల్వర్‌ను స్కూల్‌కు తీసుకువచ్చాడు. క్లాస్‌రూమ్‌లో తనను తిట్టిన ప్రధానోపాధ్యాయుడు, టీచర్లను ఆ గన్‌తో బెదిరించాడు. ఈ సంఘటనతో వారు షాక్ అయ్యారు. కాగా, హెడ్‌మాస్టార్ దీని గురించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఆ స్కూల్‌కు చేరుకున్నారు. మైనర్ బాలుడ్ని



అదుపులోకి తీసుకున్నారు. దేశీయ రివాల్వర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ బాలుడ్ని జువైనల్ జస్టిస్ బోర్డు ముందు హాజరు పర్చిన తర్వాత స్పెషల్ హోమ్‌కు తరలించారు. ఆ తుపాకీ బాలుడికి ఎలా వచ్చింది అన్నదానిపై అతడి తల్లిదండ్రులు, బంధువులను పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

## ఆస్ట్రేలియా బీచ్‌లో కాల్పుల ఘటనను ఖండించిన ప్రధాని మోదీ.



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 15**

కాల్పుల్లో మరణించిన వారి కుటుంబాలకు ప్రధాని మోదీ సంతాపం.యూదుల పండుగరోజు కాల్పులు జరగడం దారుణం.. ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా ఉగ్రవాదంపై భారత్ దశాబ్దాలుగా పోరాడుతోంది. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా భారత్ ఖండిస్తుంది : ప్రధాని మోదీ

## 19న తెలంగాణ భవన్ కు కేసీఆర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 15**

మాజీ సీఎం కేసీఆర్ ఈనెల 19న తెలంగాణ భవన్ కు రాబోతున్నారు. గోదావరి, కృష్ణా జలాల వాటాల విషయంలో ఏపీ వ్యవహరిస్తున్న తీరుపై బీఆర్ఎస్ ఎల్ పి నేతలతో చర్చించబోతున్నారు. తెలంగాణ ప్రభుత్వంపై పోరాటాలు, పార్టీ సంస్థాగత విధానాలపై నిర్ణయాలు తీసుకుంటారని పార్టీ నేతలు చెబుతున్నారు.

## బోడుప్పల్ విలీనంతో అభివృద్ధి శూన్యత

### కార్పొరేషన్ ఎన్నికలు, బీసీ రిజర్వేషన్‌పై సీఎంకి విజ్ఞప్తి





**నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 15:**

గ్రేటర్ హైదరాబాద్‌లో బోడుప్పల్ విలీనంతో ప్రాంత అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగక, ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని స్థానిక నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశం, రాష్ట్రం నలుమూలల నుంచి ఉపాధి కోసం వచ్చిన మధ్యతరగతి కుటుంబాలు బోడుప్పల్‌లో నెలకు రూ.10,000 వరకు అద్దె చెల్లిస్తూ జీవనం కొనసాగిస్తున్నాయి. కోవిడ్%-%19 ప్రభావం నుంచి ఇప్పటికీ చాలా కుటుంబాలు పూర్తిగా కోలుకోలేక, ఆర్థిక భద్రత కొరవడిన పరిస్థితి నెలకొంది ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు కోసం దరఖాస్తులు పెట్టుకున్న బోడుప్పల్ వాసులకు ఇప్పటివరకు స్థలం గానీ, ఇల్లు గానీ మంజూరు కాకపోవడం ఆవేదన కలిగిస్తోంది. గ్రేటర్ విలీనంతో 'బోడుప్పల్' అనే పేరు, గుర్తింపు కనుమరుగవుతుంది

## సూర్యాపేట హత్య ఉప్పల మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన ప్రెసిడెంట్ కేటీఆర్



**సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 15**

కాంగ్రెస్ నాయకుల చేతిలో హత్యకు గురైన ఉప్పల మల్లయ్య కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన కేటీఆర్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నూతనకల్ మండలం లింగంపల్లి గ్రామంలో కాంగ్రెస్ గుండాల చేతిలో హత్యకు గురైన బీఆర్ఎస్ కార్యకర్త ఉప్పల మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మల్లయ్య కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేసి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా....

## రవీంద్ర భారతిలో ఎస్. పి బాలు విగ్రహావిష్కరణ. పాల్గొన్న ప్రముఖులు




**హైదరాబాద్, నివాస్ న్యూస్ డిసెంబర్ 15**

ఖైరతాబాద్‌లోని రవీంద్ర భారతి ప్రాంగణంలో ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి శ్రీధర్ బాబు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతోపాటు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు హాజరయ్యారు. అనంతరం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. భావితరాల కోసమే రవీంద్రభారతిలో బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. స్వర సార్వభౌమత్వానికి బాలసుబ్రహ్మణ్యం నిలువెత్తు నిదర్శనమని అభివర్ణించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. నెల్లూరులోని తన ఇంటిని వేద పాఠశాలకు బాలు ఇచ్చేశారని గుర్తు చేశారు. బాలు మన మధ్య లేకున్నా.. పాట రూపంలో మనతోనే ఉన్నారని చెప్పారు. ప్రతిఒక్కరి మనస్సులో బాలసుబ్రహ్మణ్యం చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. మరోవైపు.. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తెలంగాణ వాదులు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతోపాటు ఉద్యమకారుడు పృథ్వీరాజ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో విగ్రహ ఆవిష్కరణ సమయంలో నిరసన తెలిపేందుకు సిద్ధమైన తెలంగాణ వాదులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రవీంద్ర భారతితో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు..

## బయటపడ్డ అమ్మవారి విగ్రహం. ప్రత్యేక పూజలు



**మంచిర్యాల, జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 15**

మంచిర్యాల జిల్లా ముల్కల మండలం నేలమాలిగలో అమ్మవారి విగ్రహం బయటపడింది. దీంతో ఈ విగ్రహాన్ని చూసేందుకు ఆ పరిసర ప్రాంతాల్లోని గ్రామస్తులు పోటెత్తారు. అమ్మవారి విగ్రహానికి పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీగా భక్తులు తరలి రావడంతో ఆ ప్రాంతమంతా జనంతో కిక్కిరిసి పోయింది. దాంతో పోలీసులు రంగంలోకి దిగి ప్రజలు క్యూ లైన్ పాటించాలంటూ విజ్ఞప్తి చేశారు. ఒకానొక సమయంలో ప్రజలను అదుపు చేయడం పోలీసులకు కష్టంగా మారింది. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరం పూజారీతోపాటు పలువురు పీఠాధిపతులు స్వామీజీలు గోదావరి పరిక్రమ యాత్ర చేపట్టారు. డిసెంబర్ 12వ తేదీన ఈ యాత్ర.. మంచిర్యాల జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా ముల్కల మండలం నేలమాళిగలో గోదావరి నది పుష్కరఘాట్‌కు వెళ్లే మార్గంలో ప్రదేశాన్ని చూపించి.. ఈ ప్రాంతంలో ఏదో తెలియని శక్తి ఉందని చెప్పారు. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయినాయి. స్థల యజమాని అనుమతితో స్థానికులు.. ఆ ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తవ్వకాలు జరిపారు. ఈ తవ్వకాల్లో సింహంపై కూర్చున్న దుర్గాదేవి విగ్రహం బయటపడింది. దీంతో అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహం బయటపడడంతో గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామంలో అమ్మ వారి విగ్రహం బయటపడడం తమ అదృష్టమని గ్రామస్తులు ఈ సందర్భంగా వెల్లడించారు..

## గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుకు కేంద్రం బిల్లు!



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 15**

దిల్లీ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందుకు సంబంధించిన బిల్లు ప్రతులను సోమవారం లోక్‌సభలో సభ్యులకు ఇచ్చింది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. గ్రామీణ ఉపాధికి ప్రత్యామ్నాయ పథకాన్ని కూడా తెరపైకి తీసుకురానున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇటీవలే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కేంద్రం.. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చింది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది.

## సకాలంలో రేషన్ పంపిణీ చేయాలి

కొమరాడ: గిరిజనులకు సకాలంలో రేషన్ ఇవ్వాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సేల్స్‌మెన్ వైఖరి మారాలని సిపిఎం నాయకులు కొల్లి సాంబమూర్తి డిమాండ్ చేశారు. రేషన్ సరుకులు అందజేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద గిరిజనులు నిరసన కార్యక్రమం చేపట్టారు. బియ్యం ఇస్తామని సేల్స్‌మెన్ చెప్పగా సోమవారం ఉదయం 8 గంటలకు డిపోకు వస్తే, సాయంత్రం 4గంటలైనా ఇవ్వలేదు. దీంతో గిరిజనులంతా స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాంబమూర్తి, గిరిజన సంఘం నాయకులు తాడంగి రంగారావు, నరేష్, శంకర్రావు, గోపాల్, ఈశ్వరరావు మాట్లాడుతూ చోళపదం పంచాయతీలోని రెబ్బ, వనధార గిరిజన గ్రామాలకు చెందిన సుమారు 80మంది రేషన్ లబ్ధిదారులకు బియ్యం ఇవ్వలేదన్నారు. సేల్స్‌మెన్ నిర్లక్ష్య వైఖరి మారాలని డిమాండ్ చేశారు.

## హయత్‌నగర్‌లో రోడ్డు ప్రమాదంవైద్య విద్యార్థిని మృతి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్15**

తెలంగాణా రాష్ట్రం రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో వైద్య విద్యార్థిని మృతిచెందారు. ఆమె తండ్రి తీవ్రంగా గాయపడ్డారు. యంసాయని ఐశ్వర్య మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ చివరి సంవత్సరం చదువుతున్నది. కాగా నేడు సోమవారం ఉదయం తన తండ్రి పాండుతో కలిసి హయత్‌నగర్ ఆర్టీసీ కాలనీ వద్ద రోడ్డు దాటుతుండగా.. వేగంగా వచ్చిన కారు వారిని ఢీకొట్టింది. దీంతో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను సమీపంలోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. అయితే అప్పటికే ఐశ్వర్య మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మెరుగైన చికిత్స కోసం ఆమె తండ్రిని మరో దవాఖానకు తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన



పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## తండ్రి పండ్ల వ్యాపారి కొడుకు నిరుద్యోగిచేపల వేటకు వెళుతున్నామని చెప్పి, 15 మందిని చంపేశారు!

### బాండీబీచ్ కాల్పులకు పాల్పడింది తండ్రీకొడుకులేనని నిర్ధారణ
### హనుక్కా వేడుకలే లక్ష్యంగా దాడి
### దూరశ్రేణి తుపాకులతో కాల్పులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

డిసెంబర్ 15 ఆస్ట్రేలియాలోని సిడ్నీ బాండీ బీచ్ కాల్పుల ఘటనకు సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నిందితులను పోలీసులు తండ్రీకొడుకులుగా గుర్తించారు. యూదుల హనుక్కా వేడుకలే లక్ష్యంగా జరిగిన ఈ దాడిలో 15 మంది మరణించగా, 42 మంది గాయపడ్డారు. నిందితులను 50 ఏళ్ల సాజిద్ అక్రమ్, అతని 24 ఏళ్ల కొడుకు నవీద్ అక్రమ్‌గా పోలీసులు ప్రకటించారు. తండ్రీకొడుకులైన నిందితుల్లో తండ్రి సాజిద్ పండ్ల వ్యాపారి కాగా, కుమారుడు నవీద్ నిరుద్యోగి. ఘటనా స్థలంలో పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల్లో సాజిద్ అక్కడికక్కడే మరణించగా, నవీద్ తీవ్ర గాయాలతో



పట్టుబడ్డాడు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి విషమంగానే ఉన్నా, నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. వీరిద్దరూ "లాంగ్ ఆర్మ్స్" (దూర శ్రేణి తుపాకులు)తో దాడికి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. నిరుద్యోగి అయిన నవీద్, రెండు నెలల క్రితమే తన ఉద్యోగాన్ని కోల్పోయి మరో పని కోసం వెతుకుతున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ దాడిలో మరణించిన వారిలో 10 ఏళ్ల బాలిక నుంచి 87 ఏళ్ల వృద్ధుడి వరకు ఉండటం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనతో సిడ్నీ నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.

## పార్లమెంట్ కు చేరుకున్న విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్.



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 15**

పార్లమెంట్ లో మంత్రి నారా లోకేష్ కు స్వాగతం పలికిన ఎంపీలు, మంత్రులు. టిడిపి పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఎంపీలతో భేటీ అయిన మంత్రి నారా లోకేష్. మరికాసేపట్లో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్ లతో సమావేశం కానున్న మంత్రి నారా లోకేష్. విద్య, ఐటి శాఖలకు సంబంధించిన పలు అంశాల పై కేంద్ర మంత్రులతో చర్చించనున్న మంత్రి నారా లోకేష్. టిడిపి పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో మంత్రి నారా లోకేష్, కేంద్ర సహాయ మంత్రి జయంత్ చౌదరి భేటీ.

## నాలుగవ రోజు ప్రభాకర్ రావు కస్టడీ విచారణ ఆ సమాచారంపైనే సిట్ ఫోకస్

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 15 తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టడీ విచారణ కొనసాగుతోంది. నాలుగవ రోజు ప్రభాకర్ రావు కస్టడీ విచారణ ప్రారంభమైంది. ఇప్పటికే మూడు రోజుల పాటు ఎస్ఐబీ మాజీ చీఫ్‌ను పలు అంశాలపై సిట్ విచారించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలను ముందు ఉంచి మరీ ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. అయితే అనేక ప్రశ్నలకు ఆయన నోరు మెదపనట్లు తెలుస్తోంది. ప్రభాకర్‌రావు వినియోగించిన ఐక్లౌడ్, జీ మెయిల్ ఖాతాల కేంద్రంగా విచారణ కొనసాగుతోంది. ఐ క్లౌడ్, జీ మెయిల్



అకౌంట్ ఖాతాల్లోని సమాచారంపై సిట్ ప్రధానంగా దృష్టిసారించింది. ప్రభాకర్ రావు ఎరేజ్ చేసిన డేటా కోసం యాపిల్, జీ మెయిల్ సంస్థలకు సిట్ ఇప్పటికే లేఖలు రాసింది. వారిచ్చే సమాచారంతో కీలక విషయాలు వెలుగు చూస్తాయని సిట్ భావిస్తోంది. అమెరికాలో ఉన్న డివైస్‌లో ఐ క్లౌడ్ ఖాతాతో ప్రభాకర్ రావు లాగిన్ అయినట్లు సిట్ గుర్తించింది. అయితే ఆ డివైస్‌ను అమెరికాలోనే వదిలేసి వచ్చారు ప్రభాకర్ రావు. ఈ క్రమంలో అసలు ఆ ఖాతాలో ఎందుకు లాగిన్ అయ్యారు అన్న కోణంలో సిట్ విచారణ సాగుతోంది..

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దారుణం

విశాఖ కలెక్టరేట్ : గత ప్రభుత్వ హయాంలో తలపెట్టిన 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయవద్దని రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారని, తమ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంతో ఇది రుజువైందని వైసిపి ఉత్తరాంధ్ర సమన్వయకర్త, మాజీ మంత్రి కురసాల కన్నబాబు అన్నారు.

# 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం

## సామాజిక తెలంగాణయే నా ధ్యేయం
## యువత, మహిళలకు రాజకీయ అవకాశాలు రావాలి
## నాణ్యమైన, మెరుగైన ఉచిత విద్య, వైద్యం ప్రజలకు అందాలి
## కాంగ్రెస్ సర్కార్ అన్ని రంగాల్లో అట్టర్ ఫ్లాప్ అయ్యింది
## రేవంత్ పాలన పై ప్రజలు తీవ్ర అసంతృప్తి తో ఉన్నారు
## హైదరాబాద్ ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేకపోయారు
## ట్విట్వర్ (ఎక్స్) లో నెటిజన్లతో ఇంటరాక్షన్
## ఆస్క్ కవిత కార్యక్రమంలో నెటిజన్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు
## (ట్విట్టర్) ఎక్స్ ట్రెండింగ్ లో నంబర్ వన్

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 15

సామాజిక తెలంగాణయే తన లక్ష్యమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరోసారి స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో తాము పోటీలో ఉంటామని తేల్చిచెప్పారు. సోమవారం ఆస్క్ కవిత హ్యాష్ ట్యాగ్ పై ట్విట్టర్ (ఎక్స్) లో పలువురు నెటిజన్లు అడిగిన ప్రశ్నలకు ఆమె వివరంగా సమాధానాలు ఇచ్చారు. తెలంగాణ విషయంలో తన విజన్, జాగృతి భవిష్యత్ కార్యాచరణ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు సహా పలు ప్రశ్నలను నెటిజన్లు సంధించారు. వాటికి కవిత ఇచ్చిన సమాధానాలు. ట్విట్టర్ (ఎక్స్) పొలిటిక్స్ విభాగం లో ఆస్క్ కవిత ఇంటరాక్షన్ నంబర్ వన్ గా నిలిచింది.




2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం

సామాజిక తెలంగాణ తన ధ్యేయమని కవిత తెలిపారు. యువత, మహిళలు వారికి నచ్చిన రంగాల్లో అవకాశాలు పొందాలని...అందుకు వారిని ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. యువత, మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు జాగృతి కృషి చేస్తుందన్నారు. కొత్త పార్టీకి సంబంధించి అడిగిన ప్రశ్నకు క్లారిటీ ఇచ్చారు. 2029 ఎన్నికల్లో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు సూచించిన పేరునే పార్టీకి పెడుతామన్నారు. తెలంగాణ సాధికారిత సాధించాలంటే మెరుగైన, నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం ప్రజలకు అందాలని అన్నారు. తెలంగాణ లో తల్లితండ్రులు పిల్లల చదువుకోసం ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టకుండా ఉండే పరిస్థితి రావాలన్నారు. ఉద్యోగాలు, స్కిల్, భద్రత మూడింటిలో దేనికి ప్రాధాన్యం ఇస్తారని ప్రశ్నించగా యువతకు ఉద్యోగాలు కల్పించటమే తన ప్రథమ ప్రాధాన్యమని చెప్పారు. ఉద్యోగాలతో పాటు వారికి భద్రత కూడా కల్పించాలన్నారు. సామాజిక న్యాయం కోసం జాగృతి పోరాటం కొనసాగుతుందన్నారు. క్రమంగా జాగృతిని చాలా బలంగా తయారు చేస్తామని చెప్పారు. త్వరలోనే జాగృతి మెంబర్ షిప్ డ్రైవ్ కూడా ప్రారంభిస్తామన్నారు. అదే విధంగా మేము వేసిన కమిటీల్లో ఇప్పటికే అన్ని వర్గాలకు అవకాశం ఇచ్చామని చెప్పారు.

కాంగ్రెస్ పాలన పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

రేవంత్ రెడ్డి పరిపాలన గురించి పలువురు నెటిజన్లు కవిత ను ప్రశ్నలు అడిగారు. రేవంత్ పాలన ఎలా ఉందన్న ప్రశ్నకు ఆమె సమాధానం ఇచ్చారు. ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో కాంగ్రెస్ అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకపోవటంతో లక్షలాది మంది విద్యార్థులు చదువులకు దూరం కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం ఆడపిల్లల చదువుకు మరణశాసనంగా మారిందన్నారు. ఇక రైతుల ఆత్మహత్యలు చాలా బాధకరమని చెప్పారు. కాంగ్రెస్ వచ్చాక వరుసగా రైతుల ఆత్మహత్యలు కొనసాగటం బాధకరమన్నారు. ప్రభుత్వం చేతగాని, నిర్లక్ష్య వైఖరిని ఇది నిదర్శనమని చెప్పారు. ఇక ఫార్మా సిటీ కోసం తీసుకున్న భూముల్లో ఫ్యూచర్ సిటీ అంటూ హడావుడి చేయటంపై మండిపడ్డారు. తర్వలోనే అక్కడి రైతులకు మద్దతుగా పోరాటం చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ వచ్చాక సింగరేణి సంస్థను తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్ఎంఎస్ తో కలిసి సింగరేణి కోసం ప్రభుత్వం పై పోరాటం చేస్తామన్నారు. హైదరాబాద్ లో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవటంపై కవిత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వెస్ట్ సిటీ పై పెట్టిన శ్రద్ధ, ఈస్ట్ సిటీ ని సిటీ అభివృద్ది చేయటంలో పెట్టలేదన్నారు.

చిరంజీవి అభిమానిని..

కవిత వ్యక్తిగత అభిరుచులకు సంబంధించి పలువురు నెటిజన్లు ప్రశ్నించారు. రామ్ చరణ్ గురించి ఒక్క మాటలో చెప్పాలని అడగగా...చాలా హంబుల్ గా ఉండే వ్యక్తి. మంచి డ్యాన్సర్ అన్నారు. ఐతే తాను చిరంజీవి అభిమానిని అని...చిరంజీవి తర్వాతే రామ్ చరణ్ అన్నారు. చిన్నప్పుడు ఎర్రమంజిల్ లో గడిపిన క్షణాలు తనకు చాలా సంతోషానిచ్చాయని అన్నారు. ఐతే రాజకీయాలు కాకుండా ఏదైనా బిజినెస్ పై దృష్టి పెట్టాలంటూ ఓ నెటిజన్ సూచించగా... అందుకు కవిత కూల్ గా అన్సర్ చేశారు. సోషల్ మీడియాలో ఇలాంటి చాలా నెగిటివ్ ఉంటుందని దాన్ని పట్టించుకోకుండా మంచిగా ఆలోచించాలని సూచించారు.

ట్విట్టర్ ట్రెండింగ్ లో టాప్

ఆస్క్ కవిత ఇంటరాక్షన్ గంటన్నర పాటు సాగింది. వందలాది మంది ట్విట్టర్ (ఎక్స్) లో ప్రశ్నలు అడి కవిత వారికి సమాధానాలు ఇచ్చారు. సోమవారం ట్విట్టర్ (ఎక్స్) పొలిటిక్స్ విభాగంలో ఈ ఇంటరాక్షన్ నంబర్ వన్ గా నిలిచింది.

# మగాళ్లకే కాదు మహిళలకు కూడా లేడీ వయాగ్రా వచ్చేసింది 10 నిమిషాల్లోనే




హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 15

టైటిల్ చూసి కాస్త షాక్ అయ్యి ఉంటారు. కానీ ఇది నిజం అండీ.! మగాళ్లకే కాదు మహిళలకు కూడా వయాగ్రా వచ్చేసింది. ఇది మన ఇండియాలో కాదులెండి.! అమెరికాలో లాంచ్ చేశారు. మరి అదేంటో ఈ స్టోరీలో తెలుసుకోండి.. ఆ వివరాలు ఇలా.. పురుషులు లైంగిక ఆరోగ్యం కోసం సుమారు మూడు దశాబ్దాల క్రితం చిన్న టాబ్లెట్ అయిన వయాగ్రాను కనుగొన్నారు. ఇక ఇప్పుడు శాస్త్రవేత్తలు తమ పరిశోధనల్లో మరో ముందడుగు వేసి.. మహిళలకు కూడా ఇలాంటి ప్రత్యామ్నాయాన్ని అభివృద్ధి చేశారు. అమెరికాకు చెందిన హెల్త్ బయోటెక్ గ్రూప్ డేర్ బయోసైన్స్ కేవలం 10 నిమిషాల్లో పనిచేసే వయాగ్రా క్రీమ్‌ను కనిపెట్టారు. ఇది మహిళలకు లైంగిక శక్తిని పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని.. దీని ధర 10 డాలర్లు మాత్రమేనని ఆ సంస్థ స్పష్టం చేసింది. ఈ క్రీమ్‌లో పురుషుల వయాగ్రాలో ఉపయోగించే సిల్డెనాఫిల్ అనే ఫాస్ఫో డయస్టరేస్-5 నిరోధక రసాయనాన్ని వినియోగించారు. దీనిని ఎలా ఉపయోగించాలన్న దానిపై కూడా సంస్థ వివరించింది. 1998లో పురుషుల లైంగిక ఆరోగ్యం కోసం వయాగ్రా టాబ్లెట్లను అందుబాటులోకి తీసుకురాగా.. ఇప్పుడు దాదాపుగా 30 ఏళ్ల తర్వాత మహిళల లైంగిక ఆరోగ్యానికి సంబంధించిన పరిశోధనల్లో శాస్త్రవేత్తలు విజయం సాధించారు. ఈ క్రీమ్‌పై క్లినికల్ ట్రయిల్స్ కూడా నిర్వహించారు. సుమారు 200 మంది మహిళలపై జరిపిన ఈ ట్రయిల్స్‌లో క్రీమ్ పనితీరుపై అత్యంత సానుకూల ఫలితాలు నమోదయ్యాయి. ట్రయల్స్‌లో పాల్గొన్న మహిళల్లో లైంగిక ఆసక్తి, కోరికలు లాంటివి గణనీయంగా పెరిగినట్లు తేలింది. ఈ క్రీమ్‌లో ఎలాంటి దుష్ప్రభావాలు లేవని సంస్థ వెల్లడించింది. పురుషులకు పిల్ రూపంలో సిల్డెనాఫిల్ అందుబాటులో ఉన్నప్పుడు మహిళలకు పిల్స్ ఎందుకు తయారు చేయలేదన్న ప్రశ్నకు ఆ సంస్థ సీఈఓ జాన్సన్ వివరణ ఇచ్చారు. మహిళల్లో సిల్డెనాఫిల్ పిల్ ప్రభావం చూపించాలంటే చాలా ఎక్కువ మోతాదు అవసరమవుతుంది. అంత మోతాదు మనిషి శరీరంపై తీవ్రమైన ప్రభావాలు చూపిస్తుంది. అందుకే క్రీమ్ రూపంలో తక్కువ మోతాదులోనే మెరుగైన ఫలితాలు పొందొచ్చునని ఆమె తెలిపారు. డేర్ బయోసైన్స్ ప్రస్తుతం అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్(FDA) అనుమతుల కోసం ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం అమెరికాలోని 10 రాష్ట్రాల్లో ఈ క్రీమ్ కోసం ప్రీ-ఆర్డర్లు స్వీకరిస్తోంది. 2026 ప్రారంభం నాటికి అమెరికా అంతటా ఈ ఉత్పత్తిని అందుబాటులోకి తీసుకురావాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

# అందం గురించి మరిఎక్కువగా గర్వపడకండి

హైదరాబాద్ నివాస్ న్యూస్

డిసెంబర్ 15 నిజ జీవితంలో జరిగే కొన్ని సంఘటనలు మనం చదివే ఏ కథకన్నా మరింత విషాదకరంగా ఉంటాయి. నేపాల్ మాజీ మిస్ వరల్డ్ రెండో రన్నరప్ నిషా ఘిమిరే కథ కూడా అలాంటి హృదయవిదారక సత్యాల్లో ఒకటి. ఫ్యాషన్ ప్రపంచం భవిష్యత్తు అని పిలిచిన ఆ అమ్మాయి ఒక వాహన ప్రమాదంతో జీవితమే కోల్పోయింది.



2018లో నిషా ప్రతి యువతి కలల్లో చూసే జీవితం గడుపుతోంది.

టాప్ మోడల్.

పరుగులు పెట్టే కెరీర్.

కుటుంబానికి ఆధారమైన కుమార్తె.

సాధారణ కుటుంబం నుంచి వచ్చి తన ప్రియమైనవారికి మంచిని అందించాలనే లక్ష్యంతో ఆమె రాత్రింబవళ్ళు కష్టపడింది. బ్రాండ్లు ఆమెను కోరుకున్నాయి, ఫ్యాషన్ ఇండస్ట్రీ ఆమె సౌబగులను ప్రశంసించింది. 2019లో తన కళను మెరుగుపర్చుకోవడానికి ఇండియా వెళ్లిన ఆమెకు ఆకాశమే హద్దులా కనిపించింది.

కానీ విధి రాసిన దారుణ మలుపు అన్నింటినీ ఛిద్రమాచేసింది.

ఒక భయంకరమైన ప్రమాదం

కెరీర్‌ను ఆపేసింది

ఆరోగ్యం కూలిపోయింది

ఆమె ప్రారంభించిన చికిత్స ప్రయాణం కత్తులతో నడకల్లా మారింది.

ఖర్చులు పెరిగేకొద్దీ

ఆమెను ప్రశంసించిన ఇండస్ట్రీ నిశ్శబ్దమైంది.

ఫోన్లు మోగలేదు.

సహాయం రాలేదు.

రంగస్తలం వెలుగుల మధ్య నడిచిన అమ్మాయి మంచంపై ఒంటరిగానే బాధతో పోరాడింది.

కానీ ఈ చీకట్లో వెలుగై వచ్చిన వ్యక్తిప్రసిద్ధ వ్యాపారవేత్త మేఘా చౌధరీ.

ఒకప్పుడు నిషా మేనేజర్ ఆమెను “చిన్న బ్రాండ్” అంటూ తిరస్కరించాడు.

అదే మేఘా నిషా చికిత్స, థెరపీలు అన్నీ భరించింది.

2021 సెప్టెంబర్ 1న నిషా మరణించిన తర్వాత కూడా ఆమె అంత్యక్రియల వరకు మేఘానే బాధ్యత తీసుకుంది.

అంతేకాదునిషా కలలైన తన తమ్ముళ్లు, చెల్లెల్ల విద్యను కొనసాగించే బాధ్యతను కూడా మేఘా తీసుకుంది.

నిషా కథ మనకు చెప్పే చేదు నిజం:

ప్రశంసలు విజయం వెంట వస్తాయి

కానీ అసలు మానవత్వం మాత్రం ప్రపంచం నిశ్శబ్దమయ్యే సమయంలో మాత్రమే కనిపిస్తుంది.

ఆమె ఎదుగుదల మనకు స్ఫూర్తి.

ఆమె పతనం మనసు పగులగొడుతుంది.

ఆమెకు అందిన దయుమానవత్వమే మనిషి విడిచిపోయే గొప్ప వారసత్వమని గుర్తు చేస్తుంది.

# ఒక్క ఓటు తేడాతో విజయం సాధించిన కోడలు



నిర్మల్ జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 15

అమెరికా నుండి వచ్చి ఓటు వేసిన మామ.. ఒక్క ఓటు తేడాతో విజయం సాధించిన కోడలు నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం బాగాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఒక్క ఓటు తేడాతో విజయం సాధించిన ముత్యాల శ్రీవేద ముత్యాల శ్రీవేద ఎన్నికల్లో నిల్చుందని అమెరికా నుండి 4 రోజుల ముందు స్వగ్రామానికి వచ్చి ఓటు వేసిన ఆమె మామ ముత్యాల ఇంద్రకరణ్ రెడ్డి ఎన్నికల్లో 426 ఓట్లకు గాను 378 పోలవ్వగా.. శ్రీవేదకు వచ్చిన ఓట్లు 189, హర్షస్వాతికి వచ్చిన ఓట్లు 188, చెల్లని ఒక్క ఓటు

# ఈ నెల 20న కొత్త సర్పంచ్ ల ప్రమాణ స్వీకారం


R.N.I.No.TELMUL/2016/73158,
HSE No.1051/2023-2025.

[Price : ₹. 5-00.

RIGHT TO INFORMATION

తెలంగాణ రాజ పత్రము

THE TELANGANA GAZETTE

PART - VII EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 63] HYDERABAD, TUESDAY, DECEMBER 09, 2025.

NOTIFICATIONS RELATING TO THE ADMINISTRATION OF PANCHAYAT RAJ

—x—

OFFICE OF THE COMMISSIONER PANCHAYAT RAJ & RURAL EMPLOYMENT

2nd ORDINARY ELECTIONS TO GRAM PANCHAYATS, 2025 – NOTIFICATION OF DATE OF 1st MEETING OF GRAM PANCHAYATS IN THE STATE.

No.CPRRE/G2/Elecs/7/2025.

Under sub-section(1) of Section-14, read with sub-section(3) of Section15 of the Telangana State Panchayat Raj Act, 2018, the Commissioner, Panchayat Raj and Rural Employment, Telangana, hereby, appoint **20.12.2025** as the date for the 1st meeting of the Gram Panchayats in the State for which elections have been conducted in pursuance of the election notification issued by the State Election Commission in its Notification.No.1085/TGSEC-PR/2025, dt:25.11.2025, except in the case of the Gram Panchayats where election could not be conducted by 17.12.2025 for various reasons, in respect of which a separate date will be appointed later.

Hyderabad,
09-12-2025.

Dr. G. SRIJANA,
*Director, PR&RE.*

—x—

Printed and Published by the Commissioner of Printing, Government of Telangana at Government Central Press, Chanchalguda, Hyderabad.

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 15

గెజిటెడ్ విడుదల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులు ఈ నెల 20న బాధ్యతలు చేపట్టనున్నారు. ఆరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రమాణస్వీకారం చేయించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూడు విడతల్లో ఎన్నికైన వారు ఒకేసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీంతో 12,700 గ్రామపంచాయతీల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి.

# తాబేదారుల కోసమే పిపిపి

కంటోన్మెంట్ : ‘టిడిపి కూటమి అధికారంలోకి వచ్చాక అన్ని రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేసింది. ప్రజా ప్రయోజనాలను పక్కన పెట్టి ‘నాకింత.. నీకెంత’ అనే విధానంతో ముందుకెళ్తోంది. అందులో భాగంగానే పిపిపి పేరిట తాబేదారులకు, అనుయాయులకు ప్రభుత్వ వైద్య కళాశాలలను కట్టబెట్టాలని చూస్తోంది..’ అంటూ శాసనమండలి ప్రతిపక్ష నేత, వైసిపి సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. వైసిపి అధికారంలోకి రాగానే ప్రభుత్వ వైద్య కళాశాలలుగా మళ్లీ పునరుద్ధరిస్తామని స్పష్టంచేశారు.

# ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాకు నో లింక్ AIIMS




హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 15

పిల్లలు, యువతలో ఆకస్మిక మరణాలు పెరగడానికి కొవిడ్ టీకానే కారణమన్న వాదనలను ఢిల్లీ AIIMS వైద్యులు కొట్టిపారేశారు. ఏడాదిలో ఇలా చనిపోయిన 18-45ఏళ్ల వ్యక్తుల మృతదేహాలను పరీక్షించి ఈ విషయాన్ని వెల్లడించారు. 45 ఏళ్లలోపు వారిలో 42.6% మంది మరణాలకు గుండె జబ్బులే ప్రధాన కారణమని, 21.3% మంది శ్వాసకోశ సమస్యలతో చనిపోయారని తేల్చారు. హఠాన్మరణాలు స్త్రీలతో పోల్చితే పురుషుల్లో 5 రెట్లు ఎక్కువగా ఉన్నాయన్నారు..!!



# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక



సంపుటి : 02 సంచిక : 22 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, మంగళవారం.16 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4













